www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 25 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :29 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జీఎస్టీ తగ్గింపులను పర్యవేక్షిస్తున్న కేంద్రం

జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి అన్ని రకాల నిత్యావసరాలు, వస్తువులు మొదలుకొని బైకులు, కార్ల వరకు ధరలు తగ్గాయి. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనా లను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కస్టమర్లకు బదిలీ చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ధరల మార్పులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించడం వీలవదు. సెప్టెంబర్ 30 నాటికి క్షేత్ర స్థాయిలో జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు అమలు గురించి నివేదిక వస్తుందని వివరణ ఇచ్చింది. ఇటువంటి ఫిర్యాదులపై మొండిగా స్పందించకూడదని కోరుకుంటున్నామని ప్రభుత్వ

# అన్నింటిలో విఫలం

- కాంగ్రెస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు
- గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుంది
- ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు.



హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం బుధవారం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పదాధికారులకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఇప్పటి వరకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుందని.. ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఎంబీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం విశ్వకర్మ - మిగతా3లో




## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు!

- జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు
- జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడి

## గ్రూప్-1 నియామకాలకు

# లైన్ క్లియర్



- నియామకాలు జరుపుకోవచ్చు
- గ్రూప్-1 ర్యాంకర్లకు గుడ్‌న్యూస్..
- తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి భారీ ఊరట
- అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం
- టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా
- గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు..

హైదరాబాద్

గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ.. మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని.. అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యూయేషన్ నిర్వహించాలని, - మిగతా3లో




## భారీగా మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు




## ప్రయాణం... భారమే

- అమెరికా వద్దంటోంది..
- ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్
- హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలు





## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

- 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!
- 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్
- బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

## స్థానిక సంస్థల ఎన్నికలకు

# ముహూర్తం?




### 29న స్థానిక షెడ్యూల్ విడుదల?

- స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు

- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం
- రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీ లు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు
- ప్రభుత్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ
- రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతున్డటం తో ఎన్నికల నిర్వహణకు అవసంమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే ప్రధాన అంశంగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉంది. ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావడంతో ఆ ప్రక్రియ చివరి అంకానికి చేరింది. రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు చేసి ప్రభుత్వానికి మంగళవారం అందజేసినట్లు తెలుస్తోంది. ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏ ర్పాట్లు జరిగిపోయాయి. ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 - మిగతా3లో



### హంతకుడే సంతాప సభ

## పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు

- కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారు.
- కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు
- 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే
- చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు
- సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్



- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తాం
- నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు
- వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు.. దేశం అంతటా ఇలానే ఉంది.
- తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నాం

## బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

**సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 మరియు అంతకు ముందు తమ సంవత్సర కాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐ ఆర్ పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

**ఏరియాల వారీగా**

రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

# మణుగూరు మునుగడకై ప్రజలు ఆందోళనలకు సిద్ధం కావాలి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి

**స్నేహ గార్డెన్స్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల, సామాజిక కార్యకర్తల నిర్ణయం**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : మరో ఐదు లేదా ఆరు సంవత్సరాలకు మించి మణుగూరులో సింగరేణి బొగ్గు గనులు ఉండవని ఉన్న గనులు కూడా త్వరలోనే మూతపడతాయని మణుగూరు ఏరియా మనుగడ ప్రశ్నార్థకంగా మారనున్నదని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్) తాజా ప్రకటన మణుగూరు ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవటం నేపథ్యంలో మణుగూరులో ఐఎఫ్టియు మణుగూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానిక స్నేహ గార్డెన్స్ లో ఐఎఫ్టియు ఏరియా అధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు, ఎంఆర్పిఎస్, సామాజిక కార్యకర్తలు సమావేశానికి హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. సమావేశానికి ముందు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్డి నాసర్ పాషా మాట్లాడుతూ 1974లో ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా పీకే 1 భూగర్భ గని ప్రారంభం అనంతరం పీకే - 2, పీకే- 3, ఓసి1, ఓసి- 2, ఓసి- 3, సెంటినరీ ఓసి, ఓ సి-4, కొండాపురం భూగర్భగని మణుగూరు ఓసి సింగరేణి సంస్థతోపాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, అశ్వాపురం భారజల కర్మాకారం, బిటిపిఎస్ లాంటి పరిశ్రమల స్థాపన పట్టణ అభివృద్ధిలో సింగరేణి భాగస్వామ్యం నిరుద్యోగ యువతకు ఉపాధి అభివృద్ధి పరంపరతో పాటు మణుగూరు పురోగమనాన్ని ప్రస్తుత తిరోగమనాన్ని మసక బారనున్న మణుగూరు పూర్వ వైభవం పై మణుగూరు మనుగడ ప్రశ్నార్థకం కానున నేపథ్యంలో అనేకమంది ఉపాధి కోల్పోనున్నారని ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా చేస్తున్న ప్రయత్నాలను మంత్రులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు అందజేసిన వినతి పత్రాలపై తమ కృషిని ఆయన సభకు వివరించారు. మణుగూరు పరిస్థితిపై సిపిఐ పార్టీ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ సింగరేణి కొరకు మణుగూరు ప్రాంతంలో నిర్వాసితుల, రైతుల ప్రజల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బొగ్గు గనుల కోసం త్యాగం చేసిన నిర్వాసితులు, రైతులు వర్తక వాణిజ్య వ్యాపారులు చేతివృత్తుల వారు ప్రజలు కొత్త గనులు ప్రారంభం కాకపోవటంతో పాటు ప్రస్తుత ప్రచారంపై తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని దీంతో మణుగూరులో భూముల,గృహాల ధరలు పడిపోయాయని ఎక్కడ చూసినా షాపులకు గృహాలకు టూ లెట్ బోర్డులు దర్శన మిస్తున్నాయని కోల్ ట్రాన్స్ పోర్ట్ తో సహా అన్ని రంగాలపై ఈ ప్రభావం పడుతోందని ప్రస్తుత పరిస్థితిపై సిపిఐ పార్టీగా తమ అభిప్రాయాలను సమావేశం ఆయన వెలిబుచ్చారు. అందరి అభిప్రాయాలు అనంతరం సింగరేణి సిఎండి ఎన్ బలరాం ప్రకటనపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, ప్రజలకు భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే మణుగూరు మునుగడ కోసం ప్రత్యేకించి కొత్త గనులు సింగరేణికి కేటాయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని దీనికై కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు సామాజికవేత్తలతో పాత్రికేయుల సహకారంతో మణుగూరు మనుగడ కొరకు ఐక్య ఆందోళనలు నిర్వహించాలని ప్రజలను కూడా కదిలించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎడారి రమేష్, ఎండి సర్వర్, మంగి వీరయ్య, జీవి రంజిత్, యువజన సంఘం నాయకులు పాయం శ్రీనివాస్, కే ప్రసాద్, సీతారాములు, సామాజిక కార్యకర్త పులిపాటి పాపారావు, బీసీ సంఘం మండల కోశాధికారి పొదిలి వీరబాబు, టియుసిఐ ఏరియా నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు, పివైఎల్ ఏరియా నాయకుడు సాధన పల్లి రవి, ఓబి వర్కర్స్ యూనియన్ పెనుగొండ నాగార్జున, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి యస్) మండలనాయకులు కొమ్ము హుస్సేన్, ఉసికెల కొండయ్య, డి.నరసయ్య, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు పెదగొని ఆదిలక్ష్మి, మణుగూరు మండల నాయకురాలు రాపర్తి లక్ష్మి, స్థానిక రెస్టారెంట్స్ అసోసియేషన్ నాయకులు మౌనిక వెంకటరెడ్డి, తెలంగాణ మోటార్ మెకానికల్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షుడు కుంకుళ్ళ బోసు, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ కుమార్, నాయకులు జంపాల యాకయ్య తదితరులుపాల్గొన్నారు.

# గొచ్చరి గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరణ

**ఘనంగా సభ్యత్వ కార్డుల పంపిణీసూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన టిడిఎం**

**అరకు ఏఎంసి వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్టిడిపి జెండా ఆవిష్కరణ సభలో అఖండ ఉత్సాహం**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు** : గూడ పంచాయతీ పరిధిలోని గొచ్చరి గ్రామంలో టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం సర్పంచ్ కంబిడి సరోజ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కొత్త సభ్యులకు సభ్యత్వ కార్డుల పంపిణీ కూడా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అరకు ఏఎంసి వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ, "కోటికి పైగా సభ్యత్వాన్ని కలిగియున్న పార్టీ దేశంలో ఏకైక టిడిపి పార్టీ. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ రూపంలో సూపర్ హిట్ చేశాం" అని తెలిపారు.అతిథులుగా గూడ టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ కంబిడి రాంబాబు, గూడ ఉప సర్పంచ్ కె. రాంబాబు, వార్డు నం. సభ్యుడు లవ రాజు, పిసా కమిటీ సభ్యులు పాంగి రామ్మూర్తి, సాగిన సన్యాసిరావు, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు సిరిగం రమణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి సిరగం బాబురావు, అలాగే పార్టీ నాయకులు ఉబ్బేటి కోటి బాబు, సురకత్తి కోటి బాబు, వంతాల రవీంద్ర, పాడి శేషగిరి తదితరులు పాల్గొన్నారు .గ్రామస్థులు అణకువతో, ఉత్సాహంతో హాజరైన ఈ సభలో, గొచ్చరి ప్రజలు కలిసి అరకు ఏఎంసి వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్‌కు ఘన సన్మానం చేశారు.గొచ్చరి గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరణ, సభ్యత్వ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని కలిగించాయి. అరకు ఏఎంసి వైస్ చైర్మన్ జ్ఞాన ప్రకాష్ కు గ్రామస్తులు ఘన సన్మానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ టిడిపి శక్తిసామర్థ్యాన్ని చాటుతూ, ఐక్యతను ప్రతిబింబించింది.

## ముల్లు మెట్ట గ్రామానికి జన్ మాన్ రోడ్డు పనులు ప్రారంభం

**73 లక్షలతో జన్ మాన్ రోడ్డు**

**రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారంలి**

**ప్రజా ప్రతినిధుల కృషికి అభినందనలులి**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా** :హుకుంపేట మండలం తడిగిరి పంచాయతీ పరిధిలోని ముల్లు మెట్ట గ్రామానికి పీ.ఎం. జన్ మాన్ నిధులతో తారు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. సోమవారం ఈ పనులను మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు, సర్పంచ్ పెనుమల రంజిత్ కుమార్, వైస్ సర్పంచ్ కిల్లో రామారావు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు మాట్లాడుతూ, "ముల్లు మెట్ట గ్రామ అభివృద్ధి కోసం రూ.73 లక్షల నిధులు జన్ మాన్ పథకం ద్వారా మంజూరు అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామస్తుల రవాణా ఇబ్బందులు తొలగిపోతాయి" అని అన్నారు. రోడ్డు మంజూరులో కృషి చేసిన సర్పంచ్, వైస్ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు వంతాల గాసన్న, పీసా ప్రెసిడెంట్ భవాని శంకర్, కిల్లో బుజ్జి బాబు, కిల్లో నాగేశ్వర రావు, మహిళలు, యువతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లో భాగంగా గట్లపై కూరగాయల సాగు

**అదనపు ఆదాయం**

**పొందుతున్న రైతు మహిపాల్ రెడ్డి**




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట** :జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన రైతు మహిపాల్ రెడ్డి తన వ్యవసాయంలో సరికొత్త ప్రయోగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో గట్లపై కూరగాయల సాగు చేసి, రైతాంగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గట్లను ఇప్పటి వరకూ వృధాగా వదిలిపెట్టే సందర్భంలో, వాటిని వినియోగించి బీరకాయ వంటి కూరగాయలు సాగుచేసి ఆయన అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ , ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో రసాయనాల వినియోగం లేకుండా, ఎరువులు, కాషాయాలు అన్నీ ప్రకృతిసిద్ధంగా తీసుకోవడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అదే సమయంలో, గట్లపై కూరగాయల సాగు చేయడం వల్ల ఖర్చు తక్కువగా ఉండి, మార్కెట్లో మంచి ధరలు లభిస్తున్నాయని గట్లపై సాగుచేసిన కూరగాయల అదనపు ఆదాయం పొదుతున్నాట్లు తెలిపారు. ఈ విధానం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని ఈ విధంగా రైతులందరూ ఆదాయ దిశగా ముందుకు సాగుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోతరవేన కుమార్ యాదవ్ ,మరియు సిబ్బంది దుమ్మటి రాము, పమ్మిడి అశోక్ రావు ,రైతులు పాల్గొనడం జరిగింది

## పాడేరు ఎస్ ఐ.తో సహా ఐదుగురికి పిచ్చికుక్క కాటు

**- పోలీసులతోపాటు ప్రజలు కూడా దాడికి గురైన ఘటన కలకలం**

**- వీధికుక్కల బారిన పాడేరు గోవిందరావుతో పాటు ఐదుగురికి చికిత్స**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా** :అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణంలో పిచ్చికుక్కల ఉన్మాదం ఆందోళన కలిగిస్తోంది. బుధవారం ఉదయం పాడేరు మెడికల్ కాలేజ్ సమీపంలో వాహనాల తనిఖీ జరుగుతున్న వేళ ఈ ఘటన చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరావుపై ఆకస్మికంగా ఒక పిచ్చికుక్క దూసుకువచ్చి కాలి భాగంలో తీవ్రంగా కొరకింది. అంతలోనే అదే కుక్క మరో ఐదుగురిపై దాడి చేసి గాయపరిచింది. దీంతో ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొన్నది. గాయపడిన వారిని వెంటనే మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అందరికీ అత్యవసర యాంటీ రేబీస్ చికిత్స అందించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, వైద్య పర్యవేక్షణలో ఉంచినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో ప్రజల్లో భయాందోళనలు వ్యాపించాయి. పట్టణంలో వీధికుక్కల విపరీతంగా సంచారం, నిర్లక్ష్యంగా ఉన్న నియంత్రణ చర్యలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దలదాకా ఎప్పుడైనా ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి వీధికుక్కల సమస్యను అదుపులోకి తీసుకొని పట్టణంలోని ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అడవి బిడ్డలకు అన్నీ కష్టాలే

**పిఓ సార్ జరా ఇటు చూడండి**

**దశాబ్దాలుగా చీకట్లో మగ్గుతున్న గిరిజన గ్రామం**

**వెలుగులు నింపండి సారూ**

**ఈ చీకటి బతుకులు ఇంకెన్నాళ్ళు**

**అధికారులు వరమిచ్చిన అడ్డుకుంటున్న ఫారెస్ట్ కిందిస్థాయి సిబ్బంది**

**పట్టించుకోని అధికారయంత్రాంగం**

**సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నే రవి**





**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** అడవి బిడ్డలను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామని చెబుతున్న ప్రజాప్రతినిధుల మాటలు నీటిమూటలవుతున్నాయని, అనాధిగా అడవినే నమ్ముకొని జీవిస్తున్న అడవి బిడ్డలకు అడుగడుగున కష్టాలే ఎదురవుతున్నాయని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆరోపించారు. కన్నాయిగూడెం పంచాయతీలోని ఆదివాసీ గ్రామం అంగూరిగూడెం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ..గిరిజన ప్రజలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఐటీడీఏ సంస్థను ఏర్పాటు చేసినా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల అలసత్వమో కానీ వారి బతుకులు మాత్రం మారడం లేదన్నారు. పేరుకే అడవి బిడ్డలుగా పిలువబడే వారికి అటవీశాఖ అధికారుల నుంచి అడుగడుగున అడ్డంకులే ఎదురవుతున్నాయని, దశాబ్దాలుగా గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో చీకట్లో మగ్గుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ గిరిజన గ్రామాలకు కరెంటు లేకపోవడం దారుణమన్నారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో పాములు, అడవి జంతువులతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు, సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతోందన్నారు. కొందరు అధికారులు స్పందించి, గ్రామానికి వెలుగులు నింపేందుకు విద్యుత్ స్తంభాలు, పరికరాలను గ్రామానికి చేర్చిన కొందరు కిందిస్థాయి ఫారెస్ట్ సిబ్బంది కుటిల యత్నంతో వివక్షచూపుతూ గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేకుండా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఐడిడిఏ పివో, సమస్యను పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని, లేని పక్షంలో కలెక్టర్‌ను నేరుగా కలిసి సమస్యను విన్నవిస్తామని, అవసరమైతే ప్రజా ఆందోళనకు సిద్ధ మని హెచ్చరించారు. పోరాటాన్ని ఎట్టి పరిస్థితిలోనూ ఆపేది లేదని తెలిపారు. అతి త్వరలోనే గ్రామానికి రోడ్డు కరెంటు, నీళ్ల సౌకర్యం కల్పిస్తానని కర్నె రవి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా రెడ్మెట్ వస్త్రాలయం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు






**సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి:** యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీనివాస్ తమ ఉపాధి కోసం తల్లిదండ్రుల సహకారంతో జూలపల్లి యాదయ్య మరియు శంకరమ్మ తన సోదరుడు జగదీష్ వారి యొక్క చేయూత నుండి తమ ఉపాధి కోసం అడుగులు వేస్తు ఇతర మార్గాల అడుగులు వేయకుండా సొంత పని జీవితానికి చాలా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకులు తెలియజేయడం జరిగింది. అందువలన తమ ఉద్దేశంతో షాపును ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, ఆమనగల్ కాంగ్రెస్ జర్నల్ సెక్రటరీ డిగ్రీ కృష్ణ ,గ్రామ అధ్యక్షులు పెరుమండ్ల రమేష్, తాలూకా యువజన కాంగ్రెస్ జర్నల్ సెక్రెటరీ నరేష్ ముదిరాజ్, తలకొండపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు ఆరీఫ్, ఎన్ ఎస్ యు ఐ మండల మాజీ అధ్యక్షులు రమేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పోతుగంటి మైసయ్య, గ్రామ ప్రజలు, యువజన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీతంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతికి అంతే లేదు...

**వార్డు సభ్యుల తీర్మానాలు లేకుండానే పనులకు ఆమోదం...**

**మొరం పేరుతో లక్షల్లో దుర్వినియోగం...**

**సహ చట్టంతో బయటపడిన అవినీతి బాగోతం...**




**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** గ్రామ అభివృద్ధి కోసం పనిచేశాడని భావించిన గ్రామ ప్రజలకు ఆ సర్పంచి ఎలాంటి అవినీతికి పాల్పడ్డాడో ఒక్కొక్క అవినీతి బాగోతం బయటకు వస్తుండడంతో గ్రామ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒక గ్రామంలో ఇంతటి అవినీతి చోటు చేసుకుంటే అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నిస్తున్నారు. ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో మాజీ తాజా సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి ఐదేళ్ల పదవి కాలంలో జరిగిన అభివృద్ధి, ఆదాయ వ్యయాల వివరాలు కోరుతూ మాజీ తాజా ఎంపీటీసీ సభ్యుడు తెడ్ల ఓదెలు సమాచార హక్కు చట్టం కింద చేసిన దరఖాస్తుతో గ్రామంలో జరిగిన అవినీతి బాగోతం బయటపడింది. గ్రామంలో అభివృద్ధి పనుల పేరుతో జరిగిన అవినీతి వివరాలను బుధవారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఓదెలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు... పల్లె ప్రకృతి వనం వెనుక నుంచి కొచ్చేరువు వరకు ఒకసారి పని జరిగితే రెండు సార్లు పని జరిగినట్లు బిల్లులు తీసుకున్నాడని తెలిపారు. పల్లె ప్రకృతి వనంలో ఒకసారి మొరం పోసి రెండుసార్లు మొరం పోసినట్లు బిల్లులు తీసుకోవడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనం ముందు నుంచి వెళ్లే దారిలో కెనాలి పైన కల్వర్టు నిర్మాణం చేయకుండా నిర్మాణం చేసినట్లు బిల్లు తీసుకున్నాడని అన్నారు. గ్రామానికి చెందిన ఎం.జగదీష్ కు ఎలాంటి ట్రాక్టర్, బ్లేడు బండి, జెసిపి లేనప్పటికీ అతని పేరుతో జంగిల్ కటింగ్ కింద సుమారు మూడు లక్షల వరకు డ్రా చేసుకున్నాడు అని అన్నారు. హనుమాన్ టెంపుల్ నుండి బోయిని మల్లయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టకున్నప్పటికీ సుమారు 5 లక్షల వరకు బిల్లులు తీసుకున్నాడని రికార్డులో తెలిసిందన్నారు. గ్రామంలో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాలకు గ్రామ వార్డు సభ్యుల తీర్మానం లేకుండానే, మినిట్స్ బుక్కులో నమోదు చేయకుండానే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూడెత్తుల పద్మ పేరు పై పనులు చేయించి బిల్లులు తీసుకున్నాడని అన్నారు. ఆ సర్పంచి ఐదేళ్ల పదవి కాలంలో గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వార్డులలో కంటి తుడుపు చర్యలుగా అక్కడక్కడ మొరం పోయించి సుమారు 15 లక్షల వరకు నిధులు స్వాహా చేశాడని అన్నారు. గ్రామ పంచాయతీ సాధారణ ఖర్చులకు సైతం లక్ష రూపాయల వరకు పంచాయతీ నిధుల నుండే ఖర్చు చేశాడని తాము సమాచార హక్కు చట్టం కింద తీసుకున్న సమాచారంతో వెల్లడైందని తెలిపారు. ఒక గ్రామ పంచాయతీ ప్రథమ పౌరుడుగా ఉంటూ గ్రామానికి వచ్చిన నిధులు అన్నిటిని దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడిన సదరు మాజీ తాజా సర్పంచ్ పై పూర్తిస్థాయిలో విచారణ చేసి దుర్వినియోగానికి పాల్పడిన నిధులను రికవరీ చేయాలని ఇటీవల జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేశామని అన్నారు. తమ గ్రామంలో జరిగిన అవినీతిపై పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లాస్థాయి అధికారులు స్పందించి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారిచే విచారణ చేపట్టి అవినీతికి పాల్పడిన మాజీ సర్పంచితో పాటు అతనికి సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తో భేటీ ఐన విజయ్ కుమార్ బృందం.

**కాంగ్రెస్ పార్టీని గజ్వేల్ లో బతికించండి అని మల్లు రవికి విన్నవించిన సీనియర్ నాయకులు**

**గాంధీభవన్ కు పెద్ద ఎత్తున తరలి వచ్చిన సిద్దిపేట జిల్లా సెల్ నాయకులు కార్యకర్తలు**

**విజయ్ కుమార్ విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చిన మల్లు రవి**





**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** బుధవారం రోజున గాంధీ భవన్ లో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి గారిని కల్సి న విజయ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ సీనియర్ నాయకులు. గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ ని కాపడాలని విన్నవించారు. మాజీ నర్సారెడ్డి పై వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈరోజు గాంధీభవన్ కు విజయ్ కుమార్ వస్తున్నాడని తెలువడంతో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ్ కుమార్ కు మద్దతుగా ప్లేకార్డ్ లు ప్రదర్శిస్తూ నినాదాలు చేసారు. విజయ్ కుమార్ కు న్యాయం చెస్తామని మల్లు రవి గారు హామీ ఇవ్వడంతో శాంతించిన సెల్ నాయకులు. ఈ కార్యక్రమలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, గజ్వేల్ మాజీ నాయిని యాదగిరి, ములుగు మండల్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, జిల్లా సెల్ ఉపాధ్యాధ్యక్షులు నరహరి, పుట్ల యేసు, శెంకర్, జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్, కొండపాక మండల్ షోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగరాజు, అకిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ నర్సింగారావు, జిల్లా కార్యదర్శి భాను చందు, యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షులు కుంచెం రవి, కిషన్, కనకవ్వ, అనిత, సునీత, మమత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ హుకుంపేట మండల కమిటీ

**హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలి.**

**అరణ్య గర్జన మహాసభ విజయవంతం చేయాలి.!**

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనరస**



**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** హాడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనరస డిమాండ్ చేశారు మూడవరోజు అరణ్య గర్జన జూపు జాత హుకుంపేట మండలం లో చేరుకొంది. మండల కేంద్రంలోని సన్యాసమ్మపాలెం, మరియు మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో మాండల కార్యదర్శి వి లక్ష్మణ్ రావు అధ్యక్షతన సమావేశంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా జిపుజాత రథసారధి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనరస మాట్లాడుతూ, అధివాసులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక హక్కులు చట్టాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నిర్వీర్యం చేయడానికి పథకం ప్రకారం కుట్ర చేస్తున్నారన్నారు.అందులో బాగంగానే మజ్జివలస, లోతేరు, గుమ్మకోట, పెదకోట, బస్కి తోపాటు మొత్తం 30పాయింట్లలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. నవయుగ అదానీ బడా కార్పొరేట్ కంపెనీలకు 5వ షెడ్యూల్ ప్రాంతంలోను భూములను అప్పనంగా అప్పజెప్పిందన్నారు.వీటిపై ఆదివాసులు తీవ్రంగా ఆందోళనలు నిరసనలు చేపట్టిన ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు.ఇది ఆదివాసుల హక్కుల ఉల్లంఘనే అన్నారు అందుకు నిరసిస్తూ ఈనెల 27న మజ్జివలాలో నిర్వహిస్తున్న అరణ్య గర్జన మహాసభను విజయవంతం చేయాలనీ వారు కోరారు.ఆదివాసులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ జూపు జాత గత 22వ తేదీ నుండి సాగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు జూపు జాత బృంద సభ్యులు కె త్రినాధ్,ఎస్ ధర్మానపదాల్,టి క్రిష్ణరావు ఎస్ హైమావతి వి లక్ష్మణ్ రావు అప్పాలకొండ పడాల్ డి కృష్ణమూర్తి బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ఆదివాసులు అంటే ఇంత చులకన

**ఆదివాసి ప్రాంతంలో వైద్య సేవలు పూర్తిగా విఫలం..**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ఆదివాసి ప్రాంతంలో గిరిజనులకు సరైన వైద్యం అందక 108 అంబులెన్స్ లేక ఆదివాసులు చనిపోతున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా మందులు లేవని పాడేరు మాజీ శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి జిల్లా కేంద్రంలో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కూత వేట దూరంలో ముళ్ళుమెట్ట గ్రామంలో నిండు గర్భిణీ స్త్రీ 108 వాహనానికి ఫోన్ చేస్తే వాళ్లు స్పందించక ప్రైవేట్ వాహనం ఆటో పై జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి సర్వోజన జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో ఆటోలోనే తల్లి ప్రసవించి మార్గమధ్యంలో పిల్ల చనిపోవడం జరిగింది.అలాగే ఈదులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కూడా సకాలంలో వైద్యం అందక చనిపోవడం జరిగింది .కాబట్టి ఈ కూటమి ప్రభుత్వానికి ఆదివాసులు అంటే ఇంత చులకన భావన ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అల్లూరి జిల్లా ఆదివాసి ప్రాంతంలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాముకాటుకి, ఇంజక్షన్ డైక్లోఫినిక్ , రాంటెడన్ కనీసం మందులు కూడా లేవని ఆమె పేర్కొన్నారు .గత ప్రభుత్వంలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు డాక్టర్లు ఒక అంబులెన్స్ ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి విభిన్నంగా ఉందని ఆమె తెలిపారు .తక్షణమే ఎన్డీఏ గవర్నమెంట్ రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పెద్దలు అధికారులు స్పందించి ఆదివాసి ప్రాంతంలో అల్లూరు జిల్లాలో ప్రతి గ్రామానికి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూడాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# గ్రామాభివృద్ధి దిశగా కొత్త అడుగు
# హౌసింగ్ డిపార్ట్మెంట్‌లో దేవానందం

**హుకుంపేట మండల హౌసింగ్ ఇంజనీర్ గా దేవానందం –**
**పట్టుదల, పనితనానికి గుర్తింపు దేవానందం కొత్త పదవి**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలానికి చెందిన అగతంబిడి. దేవానందం ,హౌసింగ్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆయన గత కొన్నేళ్లుగా హుకుంపేట మండల పరిధిలోని మత్యపురం, రాపా గ్రామ పంచాయతీలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా సేవలందించారు. తన నైపుణ్యం, కష్టపడి పనిచేసే తత్వం, పనితీరులో నిబద్ధత చూపడంతో పైస్థాయి అధికారులు ఆయన ప్రతిభను గుర్తించి ఈ పదవికి నియమించారు. దేవానందం విధుల్లో ఎప్పటికప్పుడు క్రమశిక్షణ, సమయపాలన పాటించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అర్థం చేసుకొని త్వరితగతిన పరిష్కరించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన పర్యవేక్షణలో పలు అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి కావడం స్థానిక ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచింది. ముఖ్యంగా మత్యపురం, రాపా పంచాయతీలలో రహదారి మరమ్మత్తులు, తాగునీటి సదుపాయాలు, గృహ నిర్మాణ పనులను సమర్థవంతంగా ముందుకు నడిపిన తీరు ప్రశంసనీయమైంది. హౌసింగ్ డిపార్ట్మెంట్‌లో హుకుంపేటమండల అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమించబడిన తర్వాత ఆయనపై మరింత బాధ్యతలు పడినప్పటికీ, తన అనుభవం, పట్టుదలతో వాటిని విజయవంతంగా నిర్వహించగలరనే నమ్మకం సహచర ఉద్యోగులు, ప్రజల్లో వ్యక్తమవుతోంది. "పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా, సేవగా భావించాలి" అనే తత్వాన్ని అనుసరించి ఆయన ఇప్పటి వరకు చేసిన పనుల్లోనూ అదే ప్రతిబింబించింది. ఈ నియామకంపై హుకుంపేట మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, దేవానందం మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా ఈ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, కష్టపడి సాధించిన ఫలితమే ఈ నియామకం అని పేర్కొన్నారు. మండల విద్యావంతులు, ప్రజా ప్రతినిధులు కూడా దేవానందం నియామకాన్ని అభినందిస్తూ, ఆయన మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి, ప్రజలకు మేలు చేసే పనులు చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవానందం మాట్లాడుతూ, "ఇది నా వ్యక్తిగత విజయమే కాదు, నాకు తోడ్పడిన సహచరుల, గ్రామస్తుల ప్రోత్సాహం వల్ల సాధ్యమైంది. ఇకపై హౌసింగ్ డిపార్ట్మెంట్‌లో మరింత నాణ్యతతో,



పారదర్శకంగా సేవలు అందిస్తాను" అని తెలిపారు. మొత్తం మీద, అగతంబిడి. దేవానందం మండల అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియామకమవడం హుకుంపేట మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఆయన కృషి, నిబద్ధతతో గ్రామీణాభివృద్ధికి మరిన్ని కొత్త అధ్యాయాలు రాయబడతాయని ప్రజల విశ్వాసం.

# అల్లూరి జిల్లాలో భారీ గంజాయి పట్టివేత





**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ భర్దర్ ఆదేశాల మేరకు, రంపచోడవరం డి.ఎస్పీ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో, రాజవొమ్మంగి సీఐ ఎస్. గౌరీ శంకర్ పర్యవేక్షణలో, గంగవరం ఎస్.ఐ బి. వెంకటేష్ మరియు వారి సిబ్బంది సహకారంతో,, గంగవరం గ్రామ శివారులో నెమల్లి చెట్టు సెంటర్ వద్ద గంజాయి అక్రమ రవాణా జరుగు చున్న సమాచారం మేరకు ది. 23.09.2025 సాయంత్రం 04.00 గంటలకు వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీ సందర్భంగా, ఎండపల్లి వైపు నుండి వచ్చిన 1 స్కార్పియో వాహనం, 1 మోటార్ సైకిల్ మరియు 1 మినీ వ్యాన్లో ప్రయాణిస్తున్న వ్యక్తులు వాహనాలను అడ్డగించి వాతిని తనిఖీ చేయగా, అశోక్ లేలాండ్ బదదోస్త్, వాహనంలో 900 కిలోల గంజాయి (మొత్తం విలువ రూ.45,00,000/-)ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు: 1. మహీంద్రా స్కార్పియో - : ఓ డి 30 6189 2. అశోక్ లేలాండ్ బడాదోస్త్: ఏపీ .39 టి క్యూ.5919 3. అవెంజర్ బజాజ్ - : ఏపీ .39 ఏం యు.6949 4. 5 మొబైల్ ఫోన్లు ఈ ఘటన గంగవరం మండల తహశీల్దార్, తూకందారుడు మరియు మధ్యవర్తుల సమక్షంలో జరిగింది. దీని ఆధారంగా, ది. 23.09.2025 రాత్రి 07.00 గంటలకు గంగవరం పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 78/2025 20F 1985 . 66 (నిందితులు): ఏ-1) పరియస్ విశ్వాస్, భరత్ బిశ్వాస్ 31, : ఎస్టి-బెంగాలీ కం వాడ విలేజ్ ఎంవీ 29 మల్కనగిరి డిస్ట్రిక్ట్ ఒరిస్సా స్టేట్, కీ ఈ నిందితుడిపై మల్కనగిరి జిల్లాలో గంజాయి రవాణాకు సంబంధించి ఇప్పటికే ఎన్.డి.పి.ఎస్ కేసులు ఉన్నాయి. గతంలో 920 కిలోల గంజాయి కేసులో పరారీలో ఉన్నాడు. ఏ-2) రవీంద్ర ఖరా, ఖగేశ్వర్ ఖరా, : 20, : ఎస్టీ-డోరా, నుతేఖ్‌పదర్, రాలెగడ, మల్కన్‌గిరి జిల్లా, ఒడిషా రాష్ట్రం. 2 ఏ-3) ముర్ల లక్ష్మణరావు, కాసులరావు, వయస్సు: 24, నివాసం: -కొండా రెడ్డి, గుమ్మిరేవులు గ్రామం, దారకొండ పంచాయతీ, అల్లూరి జిల్లా. ఏ-4) సఖానాథ్ రే, రఘునాథ్ రాయ్, 50, : ఎస్సీ-బెంగాలీ, కంవాడ గ్రామం, ఎం.వి.29, మల్కన్‌గిరి జిల్లా, ఒడిషా రాష్ట్రం. ఏ-5) నక్క, శివప్రసాద్ సన్నాఫ్ రమణ, : 25, శెట్టి, బలిజ డి.నెంబర్.4-116, డ్రైవర్స్ కాలనీ గోకవరం విలేజ్ మరియు మండలం ఈస్ట్ గోదావరి (జిల్లా .) ఈ నిందితులు ఒక గ్యాంగ్‌గా (ఆర్గనైజడ్ క్రైమ్.) ఏర్పడి, ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి, చిత్రకొండ డివిజన్ లో గల గ్రామాల పరిసరప్రాంతాలలో గంజాయి కొని, రాజమహేంద్రవరం మరియు విజయవాడ, చెన్నై, మహారాష్ట్ర, పరిసర ప్రాంతాల్లో అధిక రేట్లకు గజాయిని విక్రయించాలనే ఉద్దేశంతో తరలిస్తుండగా పట్టుబడినారు. రైడ్ లో పాల్గొన్న సిబ్బంది: ఎస్ఐ.బి.వెంకటేష్ ,ఎస్ఐ.- సిహెచ్. వి.వి. మహర్షి, హెచ్ సి- కే.రాంబాబు, పీ.సి.లు. సిహెచ్.అశోక్, కె. సాయినాద్, సిహెచ్. వీరబాబు, హెచ్ జి. కొండబాబు లను శ్రీ జిల్లా యస్.పి. వారు అభినందించినారు.

# ఉత్పత్తి, వినియోగం నివారించడమే లక్ష్యం

**గంజాయి వినియోగం సమాజానికి చేటు**

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** గంజాయి వినియోగం సమాజానికి చేటని, గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపై ఉందని, ఉత్పత్తి, వినియోగం నివారించడమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. బుధవారం కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఈగల్, పోలీస్, వ్యవసాయశాఖ, అటవీశాఖ, ఉద్యాన, వైద్య ఆరోగ్య, విద్యా, ఐసిడిఎస్, ఎక్సైజ్, అటవీశాఖ, డిఆర్డిఏ, సిపిఓ, డ్వామా, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న యాక్షన్ ప్లాన్ అంశాల అమలుపై ఆరాతీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్పత్తి, వినియోగం నివారించడమే లక్ష్యమని, ప్రతీ నెల నిర్వహించిన సమావేశాలకు హాజరైన సంబంధిత శాఖల అధికారులు పూర్తి డేటా తో హాజరు కావాలని ఆదేశించారు. పోలీస్ నిఘాతో పాటు ప్రతీ చెక్ పోస్ట్ దగ్గర గంజాయి రవాణా నియంత్రణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గంజాయి ఉత్పత్తి, రవాణా, వినియోగం పై దృష్టి సారించి వినియోగం తప్పు అన్న విషయాన్ని విద్యార్థులకు అవగాహనా కల్పించాలన్నారు. అన్ని శాఖలు ప్రణాళికలు సిద్ధం చేసుకొని గంజాయి నిర్మాలనపై ప్రజల్లో అవగాహనా కల్పించాలన్నారు. గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై కళాశాలల్లో అవగాహనా సదస్సులు, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలలో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన పిర్యాదు పై తీసుకోవలసిన చర్యలపై సూచనలు అందజేశారు. గంజాయి సాగు చేసే రైతులు, సరఫరాదారులు పై ప్రత్యేక దృష్టి పెట్టి అటు వంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, స్వయం



ఉపాధి పథకాలు, బ్యాంకు రుణాలు, పశువులు, మేకలను మంజూరు చేయాలని స్పష్టం చేసారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలన్నారు. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా వారి స్థిర, చరాస్తులను జప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గంజాయి స్మగ్లర్లకు గిరిజన గ్రామాల్లో ఆశ్రయం కల్పించడం నేరమని అన్నారు. బస్టాండ్లలో పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. జాతీయ విద్యా విధానాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ముందుగా ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం అని, అలాగే ప్రజలతో సంబంధాలు ఉన్న శాఖల అధికారులు గంజాయి పండించ కూడదనే అవగాహన స్థానిక ప్రజలకు కల్పించాలన్నారు. పిపిటి ద్వారా గంజాయి ఉత్పత్తి, నివారణకు చేపట్టవలసిన పనులకు సంబంధించి రెవిన్యూ, పంచాయతీ రాజ్, అటవీ, వ్యవసాయ, ఉద్యాన, రవాణా విద్యా, యూత్ వెల్ఫర్,వైద్య ఆరోగ్య, ట్రైబల్ వెల్ఫర్ శాఖల వారీగా వివరించారు. ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల్లో గంజాయి నిర్మాలన చర్యల్లో భాగంగా పిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయడం జరిగిందని ఐసిడిఎస్ పి.డి వివరించారు. అలాగే వ్యవసాయ, ఉద్యాన శాఖ, డిఆర్డిఎ చేపట్టిన పనులు వివరించారు. సమావేశంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారులు తిరుమణి శ్రీపూజ, స్మరణ్ రాజ్, అపూర్వ భరద్వాజ్. పాడేరు, రంపచోడవరం, చింతూరు సబ్ కలెక్టర్ లు డిఎఫ్ఓ పి.వి.సందీప్ రెడ్డి, (వర్చువల్), పాడేరు కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వర నాయుడు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా, డిఆర్డిఎ పిడి వి మురళీ, సిపిఓ పి.ప్రసాద్, ఎల్డిఎం మాతునాయుడు, జిల్లా ఉద్యాన శాఖా అధికారి కె. బాలకర్ణ వివిద శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## జమ్మికుంట వీణవంక రోడ్డులో గ్రోమోర్ వద్ద రైతుల ఆందోళన




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :**జమ్మికుంట వీణవంక రోడ్డులో గల గ్రోమోర్ యూరియా డిపో వద్ద రైతులు ఆందోళనకు దిగారు. యూరియా బస్తాలను సిబ్బంది బంధుమిత్రులకు కేటాయిస్తున్నారని, నిజంగా అవసరమైన రైతులకు అందించడం లేదని వారు ఆరోపించారు. రైతులు చెబుతూ "మా పొలాల్లో పనులు ఆగిపోతున్నాయి. యూరియా లేక పంటలు ఎండిపోతున్నాయి. కానీ గ్రోమోర్ సిబ్బంది మాత్రం పరిచయాలకు బస్తాలు కేటాయిస్తున్నారు. ఇది మా పట్ల అన్యాయం" అని తెలిపారు. రైతుల ఆరోపణలపై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. యూరియా కొరతపై ప్రభుత్వం, అధికారులు స్పందించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి స్పందించాల్సిందిగా రైతులు కోరుతున్నారు. "ప్రజా ప్రతినిధులు మౌనం వహిస్తే, మా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారు అంటూ రైతులు ప్రశ్నించారు

## సోషల్ వాయిస్ ఫౌండేషన్ మార్షల్ ఆర్ట్స్ పోటీలను ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా



**సామాన్యుడి అస్త్రం జనగామ :**క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి యువత గంజాయి బారిన పడకుండా సోషల్ వాయిస్ ఫౌండేషన్ కృషికి అభినందనలు ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్ జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక మినీ స్టేడియంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మంగళంపల్లి రాజు అధ్యక్షతన మార్షల్ ఆర్ట్స్ పోటీలను నిర్వహించగా ఈ కార్యక్రమంలో 150 మంది క్రీడాకారులు 4 అంశాల(కరాటే, కుంగ్ ఫూ, బాక్సింగ్, తైక్వాండో)లలో పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ కార్యనిర్వాహక డైరెక్టర్ సముద్రాల దేవి ప్రసాద్ సామాన్యం చేయగా ఈ కార్యక్రమాన్ని జనగామ జిల్లా ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో యువత గంజాయి బారిన పడకూడదని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు, సోషల్ వాయిస్ ఫౌండేషన్ క్రీడా పోటీల ద్వారా విద్యార్థులను మంచి లక్ష్యం దిశగా తీసుకెళుతుందని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని సోషల్ వాయిస్ ఫౌండేషన్ లాంటి సంస్థలు ముందుకు రావడం ద్వార యువత పెడదోవ పట్టకుండా కొంత మేరకు ఉపయోగపడుతుందని, యువత మత్తు పదార్థాలకు బానిస అయితే వారి భవిష్యత్తు పాడవడమే కాకుండా కుటుంబం కూడా రోడ్డున పడుతుంది కాబట్టి విద్యార్థులు , యువత జాగ్రత్తగా ఉండాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపి గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు సారయ్య,విక్రమ్,సంతోష్, అబ్బాస్, వినోద్ పాల్గొనగా సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు బిట్ల చిన్న, నల్ల వినోద్, వెంపటి అజయ్, తుంగ కౌశిక్, సాగరిక, రుద్ర, అనూష, లలనా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా మహంకాళి యూత్ ఆధ్వర్యంలో దుర్గ దేవి ఆగమన్ .

**పోతురాజుల నృత్యాలతో జమ్మికుంట పురవీధులలో దుర్గ దేవి ఆగమన్.**

**ఒగ్గు కళాకారుల డప్పు చప్పుళ్ళు తో , డీజే పాటలు , రంగు రంగుల దీపాల కాంతులతో పోతురాజుల నృత్యాలతో దద్దరిల్లిన జమ్మికుంట పట్టణం .**



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం లో మహంకాళి యువత ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గత 8 సంవత్సరాలుగా నిర్వహిస్తూ సోమవారం రోజున జమ్మికుంట పట్టణంలో అమ్మవారిని పురవీధుల గుండా పోతరాజులతో డప్పు చప్పులతో ఘనంగా ఊరేగింపు చేసి అమ్మవారిని ప్రతిష్టాపించడం జరిగింది రెండవ రోజు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరి దేవి గ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహంకాళి యూత్ సభ్యులు మాట్లాడుతూ దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడమే తమ లక్ష్యం అని ఆ అమ్మ పట్టాన ప్రజలను మరియు పరిసర గ్రామాలను పాడిపంటలు రక్షించాలని , సుభిక్షంగా ఉంచాలని అమ్మవారికి పూజలు చేసి కోరుకున్నారు

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్




**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శికాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, పాడేరు తహసీల్దార్ అరుణ్ చంద్ర, ఉప తాసిల్దార్లు సోమేశ్వరరావు, లక్ష్మణమూర్తి, మత్స్య రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..

**గురుకులాల విద్యార్థులు నిన్న అఖిలేష్ నాయక్,నేడు కల్వల దీక్షిత్ ఆరోగ్యాలపై నిర్లక్ష్యం చేస్తున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..**

**టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మధు..**







**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం చేస్తూ చెలగాటమాడుతున్న ప్రిన్సిపల్ హెల్త్ సూపర్వైజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు డిమాండ్ చేశారు. పరిసరాలు పరిశుభ్రత సానిటేషన్ పౌష్టిక ఆహారం అందకపోవడంతో విద్యార్థులకు అనారోగ్య బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవంపల్లి గురుకుల పాఠశాల/ కళాశాలలో చదువుతున్న పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సుజాత తిరుపతి దంపతుల మొదటి కుమారుడైన అఖిలేష్ నాయక్ 6వ విద్యార్థికి క్యాబిస్ (గజ్జి) తీవ్రంగా కావడంతో దయనీయమైన పరిస్థితిని రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ (ప్రభు) కు తెలియజేయగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ ద్వారా ఆదేశించగా వారి స్వగ్రామానికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే కాకుండా కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూర్ గ్రామానికి చెందిన కలువల దీక్షిత్ దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతుండగా తన కాలుకు గాయం కాగా అట్టి విషయాన్ని హౌస్ మాస్టర్, హెల్త్ సూపర్వైజర్ దృష్టికి తీసుకువెళ్లగా తూతూ మంత్రంగా టాబ్లెట్ ఇచ్చి తగ్గుతుంది పో అనే నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో అట్టిగాయం తీవ్రం కావడంతో తన తండ్రి లక్ష్మణ్ దృష్టికి ఫోన్ ద్వారా తెలపడంతో పాఠశాలకు వెళ్లిన తన తండ్రిని ప్రిన్సిపల్ ఫోన్ చేసి తమ కుమారునికి గాయం తీవ్రమైందని అనుమతి ఇవ్వాలని కోరగా హౌస్ మాస్టర్ నిర్లక్ష్యం చేస్తూ గంటపాటు క్యాంపస్ లోని తిప్పడం జరిగిందన్నారు. దసరా సెలవులు ఇవ్వడంతో తమ కుమారుడిని ఇంటికి తీసుకువచ్చి గాయం తీవ్రం కావడంతో కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించారు. లేట్ అయితే తమ కుమారుని గాయమైన కాలనీ తీసివేయవలసి ఉందని డాక్టర్లు తెలిపారని తండ్రి తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాపాయ స్థితికి తీసుకువచ్చిన ప్రిన్సిపల్ హౌస్ మాస్టర్ హెల్త్ సూపర్వైజర్లు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో టిజిపిఏ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బాలురు చదువుతున్న గురుకులంలో వుమెన్ హెల్త్ సూపర్వైజర్ ఉండడంవల్ల విద్యార్థులు ఆమె కు పర్సనల్ ప్రాబ్లమ్స్ చెప్పలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలుర గురుకులంలో మెన్ హెల్త్ సూపర్వైజర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలను ప్రిన్సిపల్ టీచర్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు తెలిపారు. అన్నారు. అదే విధంగా పై సమస్యలపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలని పార్ట్ టైం పిఏటి శివ విచక్షణ రహితంగా కొడుతూ టి సి ఇచ్చి పంపిస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు దేవంపల్లి గురుకుల విద్యార్థుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం చేయాలని, విద్యార్థుల ఆరోగ్యలను నిర్లక్ష్యం చేసి ప్రాణాపాయ స్థితికి తీసుకువచ్చిన కారకులైన వారందరిపై రియల్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పెగడపల్లి మండలంలో మంత్రి పర్యటన

**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి:** పెగడపెల్లి మండలం కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లిఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "రాష్ట్రంలోని ప్రతి గిరిజన తండాకు రహదారులు కల్పించడం మా ప్రభుత్వం లక్ష్యం. గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తాం. నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంగా నిలుస్తుంది" అని అన్నారు.కీచులాటపల్లి గ్రామం నుండి ధర్మారం మండలం మల్లాపూర్ వరకు ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులను పరిశీలించారు. అక్కడి రైతులు సూచించిన సమస్యలపై స్పందిస్తూ రైతుల అభిప్రాయం మేరకే రహదారి నిర్మాణం చేపడతామని,ఎవరికి ఇబ్బంది కలగకుండా పనులు జరిగేలా బాధ్యత వహిస్తానని,తండాలకు రహదారులతో పాటు సంక్షేమ భవనాల నిర్మాణానికి కూడా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 78 మంది లబ్ధిదారులకు



రూ.16,87,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే నాలుగు నెలల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించిన నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల రాజేందర్ రెడ్డి కుటుంబానికి, విద్యుత్ శాఖ నుంచి వచ్చిన రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.

# మొబైల్ ఆచూకీ కనుగొని యజమానికి అప్పగించిన ఇల్లందకుంట పోలీసులు

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలానికి చెందిన మొహమ్మద్ సాజిద్ (26) తన మొబైల్ ఫోన్‌ను గత నెల 26-08-2025న సికింద్రాబాద్ నుండి జమ్మికుంటకు రైలులో వస్తున్న సమయంలో పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై ఆయన 28-08-2025న ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోర్టల్ ద్వారా మొబైల్ ఆచూకీని గుర్తించి, 24-09-2025న మొహమ్మద్ సాజిద్‌కు తిరిగి అందజేశారు. మొబైల్‌ను తక్షణమే గుర్తించిన కానిస్టేబుల్ కుమారస్వామిని, సబ్‌ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ, "మొబైల్ లేదా ఇతర వస్తువులు పోగొట్టుకున్న వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా వాటిని తిరిగి పొందే అవకాశాలు ఎక్కువ ఉంటాయి" అని ప్రజలకు సూచించారు




## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం






**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు జనగామ పట్టణానికి చెందిన నాగంపల్లి లిఖిత జయంతి సందర్భంగా వారి తల్లితండ్రులు నాగంపల్లి మహేందర్ సరిత మరియు అన్న,అక్కలు, గణేష్ అర్జున్,అఖిల జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన కూతురిని స్మరించుకోవడం జరిగింది జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు లిఖిత జయంతి సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి తల్లితండ్రులకు మరియు అన్న, అక్కలకు, అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సందర్భం ఏదైనా పది మంది పేదవారి ఆకలి తీర్చి వేడుకలు జరుపుకోవాలి అని ఇప్పుడు ఉన్న యువతకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన టీమ్ సభ్యులకు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్,మోక్షజ్ఞ, మహమ్మద్ యాకూబ్,రాకేష్,మరియు తదితరులు పాల్గొన్నారు

## ఏపీటీఆర్ఏ విలేకరుల సమావేశం వాయిదా

**హుకుంపేటలో జరగాల్సిన సమావేశం వాయిదా**

**త్వరలో కొత్త తేదీ ప్రకటించనున్న ఏపీటీఆర్ఏ**

**ఏపీటీఆర్ఏ విలేకరుల సమావేశం వాయిదా**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** రేపు, అనగా సెప్టెంబర్ 25న హుకుంపేట మండలంలో జరగాల్సిన ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఏపీటీఆర్ఏ) విలేకరుల సమావేశం కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఈ విషయాన్ని ఏపీటీఆర్ఏ హుకుంపేట కార్యవర్గం ప్రత్యేక ప్రకటనలో తెలిపింది. అన్ని మండలాల విలేకరులు ఈ మార్పును గమనించి అసౌకర్యానికి చింతించవలసిన అవసరం లేదని, త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని కార్యవర్గం స్పష్టం చేసింది.

## గిరిజన హక్కుల పరిరక్షణే అభివృద్ధికి మార్గం చట్టు మోహన్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా:** అల్లూరి జిల్లా (పాడేరు) ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పి.ఓ) తిరుమణి, శ్రీ పూజ (ఐఏఎస్.) ని ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్రీ చట్టు మోహన్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు సోమేల స్వామి, సమర్ధి నరేష్ పాల్గొన్నారు. చట్టు మోహన్ మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ చట్టాలు, హక్కులు కచ్చితంగా అమలు కావాలి. గిరిజనులకు మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, విద్యార్థులకు నాణ్యమైన వసతి గృహాలు అత్యవసరం. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధిని కేంద్రీకరించి ముందుకు నడిస్తేనే సమాజం సశక్తమవుతుంది. గిరిజనుల ఆర్థిక, సామాజిక స్థాయిని పెంచే విధానాలు రూపుదిద్దుకోవాలి" అని అన్నారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి పైన కూడా దృష్టి పెట్టాలని సూచించారు. గిరిజనుల ఆత్మాభిమానాన్ని కాపాడుతూ సమాన హక్కులు కల్పించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమర్ధి నరేష్, సోమేల స్వామి కలిసి ఐటిడిఏ అధికారిని అభినందించి, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వ సహకారం మరింతగా పెరగాలని ఆకాంక్షించారు.



## నంచర్లలో ఉచిత యోగా శిక్షణ తరగతులు

**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి:** పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో శ్రీ వేద యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రామాలయ ఆవరణలో ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభమైనవి ఇట్టి యోగా శిక్షణ తరగతులను స్త్రీ పురుషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమంలో యోగా శిక్షకులు కంటెం గంగారాం, చింతగింది కిషోర్,జుంజురు రాయమల్లు పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో నంచర్ల గ్రామ అధ్యాపకులు లింగంపల్లి లచ్చయ్య, మాజీ ఉపసర్పంచ్ కుంటాల శ్రీనివాస్ నాయకులు రంగు ప్రభాకర్ గౌడ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# 50వేల కోట్ల విలువైన 923.14 ఎకరాల భూమి.

**హైదరాబాద్ :** హైదరాబాదులో ప్రభుత్వ చెరువులను, కుంటలను, నాలాలు పరిరక్షించేందుకు రేవంత్ ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. హైడ్రాను తీసుకొచ్చిన నాటి నుంచి హైదరాబాదులో అక్రమంగా నిర్మించిన కట్టడాలను.. చెరువులను, నాలా లను పరిరక్షిస్తోంది. ఇటీవల హైడ్రా కోసం ప్రభుత్వం ఏకంగా ఒక పోలీస్ స్టేషన్ కూడా నిర్మించింది. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించడానికి ఒక విభాగాన్ని కూడా ఏర్పాటు చేసింది.హైడ్రా ద్వారా చేపడుతున్న పనులను ఆ సంస్థ అధిపతి రంగనాథ్ ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఈ విభాగాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇది ఆయన మానస పుత్రిక కాబట్టి దాని కార్యకలాపాలను.. సాధిస్తున్న ప్రగతిని ఆయన గమనిస్తున్నారు. వాస్తవానికి హైడ్రా ఏర్పాటును కాంగ్రెస్ నాయకులు స్వాగతిస్తుండగా.. గులాబీ పార్టీ నాయకులు వ్యతిరేకిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా చేసింది ఏమీ లేదని.. హైడ్రా వల్ల హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని ఆరోపిస్తోంది. గులాబీ పార్టీ ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ.. హైడ్రా పనితీరు మాత్రం మెజారిటీ ప్రజల అభిమానాన్ని పొందుతున్నది. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు, కబ్జాల తొలగింపు వంటి బహుళ విధానాలలో హైడ్రా పనిచేస్తోంది. హైడ్రా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 50 వేల కోట్ల విలువైన 923.14 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. చెరువులలో, కాలువలలో ఆక్రమణలు తొలగించింది. ప్రకృతిని పరిరక్షించింది. హైదరాబాద్ నగరానికి సరికొత్త భవిష్యత్తును అందించింది. ఇప్పుడు వస్తున్న ఆరోపణ సంగతి ఎలా ఉన్నా.. హైడ్రా చేసిన పనులు భవిష్యత్తులో హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో ఉపయోగాన్ని ఇస్తాయని హైడ్రా అధిపతి రంగనాథ్ చెబుతున్నారు. హైడ్రా చర్యలు కాస్త కఠినంగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తు కాలంలో అవి ఎంతో గొప్ప ఫలితాలను ఇస్తాయని రంగనాథ్ దీ మా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు హైడ్రా 581 ఆక్రమణలు తొలగించింది. ఇందులో బడా బాబులవే ఎక్కువగా ఉన్నాయని రంగనాథ్ పేర్కొన్నారు.ఇప్పటికే 275 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకుని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. భూ మాఫియాపై ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కఠిన చర్యలకు ఇది నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని తిరిగి ప్రజల అవసరాల కోసం వినియోగిస్తారని తెలియజేశారు. గతంలో శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మాణంలో ఉన్న భారీ అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సికింద్రాబాద్‌లల్లో ఆక్రమణకు గురైన చెరువులను పరిరక్షించడం, వాటిల్లో వెలిసిన అక్రమ కట్టడాలను కూల్చివేయడానికి ప్రత్యేకంగా హైడ్రా వ్యవస్థను తెరమీదికి తీసుకొచ్చింది తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

# బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి గెలిస్తే, రూ. 25 కోట్లకు పైగా విలువైన ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులలో అత్యంత వెనుకబడిన తరగతులకు (ఈబీసీ) రిజర్వేషన్లు కల్పిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పట్నాలో జరిగిన అతి పిఛ్రా న్యాయ సంకల్ప్ సింపోజియంలో రాహుల్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని హామీనిచ్చారు. నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు. వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు. దేశం అంతటా ఇలానే ఉంది. తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నామని రాహుల్ పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై విమర్శలు గుప్పిస్తూ, జేడీయూ ప్రభుత్వం ఈబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. న్యాయ సంకల్ప్ సింపోజియంలో పది అంశాల తీర్మానాన్ని రాహుల్



ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు దీనిని అమలు చేస్తామని తెలిపారు. 'ఎక్స్'లో కాంగ్రెస్ పోస్ట్ లోని వివరాల ప్రకారం పది అంశాలు..

1. అత్యంత వెనుకబడిన తరగతులపై దురాగతాల నివారణ చట్టానికి ఆమోదం.
2. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ఈబీసీలకు రిజర్వేషన్లను 20శాతం నుండి 30శాతానికి పెంచడం.
3. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయడానికి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌ను సవరించడం.
4. నియామకాలలో సముచితమైనది కాదు (ఎన్ఎఫ్ఎస్) నిబంధన చెల్లదని ప్రకటించడం.
5. ఈబీసీ జాబితా రూపకల్పనలో సమతుల్యానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం.
6. భూమిలేని కుటుంబాలకు భూమిని కేటాయించడం.
7. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఈబీసీల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు.
8. విద్యా హక్కు చట్టం (2010) కింద ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఈబీసీ, ఓబీసీ, దళిత, గిరిజన వర్గాల పిల్లలకు కేటాయింపు.
9 రూ.25 కోట్ల వరకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ఈబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడం.
10. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5) కింద అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్లను వర్తింపజేయడం.

బీహార్ ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ప్రముఖ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు కొనసాగుతున్నాయి.

# ప్రయాణం... భారమే

**ముంబై :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం.




ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

**ప్రయాణం...భారమే**

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి.2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

**ఈ ఏడాది ధరల ట్రెండ్స్..**

ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు




రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు

## లేహ్ లద్దాక్‌లో తీవ్ర ఉద్రిక్తత.. కేంద్రం సంచలన నిర్ణయం

ఢిల్లీ: లద్దాఖ్‌లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో నలుగురు మృతిచెందగా, 50 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలంటూ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. లేహ్ నగరంలో ఆందోళనకారులు బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టారు.



పోలీసులతో ఘర్షణకు దిగారు. పెద్ద సంఖ్యలో యువత నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నిరసనలపై కేంద్రం బ్యాన్ విధించింది. ఎలాంటి ఆందోళనలకు అనుమతి లేదని కేంద్రం స్పష్టం చేసింది. హింస చెలరేగడంతో లద్దాఖ్ ఉద్యమకారుడు, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తన 15 రోజుల దీక్ష విరమించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కోరుతూ జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఆయన దీక్షను ముగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నగరంలో ఆంక్షలు విధించారు. వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. ఇది 'జెన్-జెడ్ విప్లవం'గా అభివర్ణించారు. లద్దాఖ్‌ను 6వ షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రదర్శనలపై నిషేధం విధించిన ప్రభుత్వం.. శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను 2019 ఆగస్టులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో.. రాష్ట్ర హోదా, 6వ షెడ్యూల్ అమలు కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర హోదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళనకారులు లేహ్ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు.

## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు..!



జమ్మూకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. అయితే జమ్మూకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ద్వైవార్షిక సైకిళ్లలో ఉన్నాయని, కాబట్టి చట్టప్రకారం ఆ నాలుగు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు 'ఏకే వాలియా %జం% భారత ప్రభుత్వం (1994)' కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు వేర్వేరు కేటగిరీలకు సంబంధించినవై ఉన్నప్పుడు ఆయా స్థానాలకు ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించాలని నాడు ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో రెండు రాజ్యసభ స్థానాలు 2021 ఫిబ్రవరి 15న ఖాళీ కాగా, మరో రెండు స్థానాలు 2021 ఫిబ్రవరి 10 కంటే ముందు ఖాళీ అయ్యాయి. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర క్యాబినెట్‌లో చేరడంతో పంజాబ్‌లో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఈ ఐదు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 24న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు




**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ సమక్షంలో లొంగిపోయిన ఈ మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నారని సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరంగా అమలు చేయడం, దీనికితోడు ప్రభుత్వ పునరావాస విధానం అమలు అవుతున్నందున నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గతంలో పలు విధ్వంసక సంఘటనలలో పాల్గొన్నారని బస్తర్ ఐజీ వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వీడేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు.. జార?ండ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ప్రస్తుతం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మా వోయిస్టులు మృతి చెందారు. అలాగే జార?ండ్‌లో కూడా భద్రతా బలగాలకు, మావో యిస్టుల మధ్య కాల్పులు జరగగా, ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

## ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు

**చెన్నై :** గతంలో అనేక స్లాబులున్న జీఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల




జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు. అయితే దానిపై కూటమినేతలు ఎటువంటి మాటలు మాట్లాడలేదు. మరోవైపు కొందరు దక్షిణాది వంటకాలపై కేంద్రం కక్ష కట్టిందని.. జీఎస్టీతో ప్రజల తినే ఆహారంపై కూడా ఉక్కు పాదం మోపుతోందని ఆరోపిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది

# కాంగ్రెస్ పార్టీ తీరు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు.

**రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా?**

రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు..**

మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అన్నడు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు అని హరీశ్‌రావు నిలదీశారు.

**నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు కేసీఆర్..**

కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. అదనపు టిఓఆర్ ప్రకారం, మేము కృష్ణా జలాల్లో మొత్తం 935 టీఎంసీల వాటా సాధించేందుకు గ్రౌండ్ తయారు చేసినం. 811 టీఎంసీలు, 195 సర్ ప్లస్ వాటర్ షేర్, 45 టీఎంసీల పోలవరం వాటర్. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు 904 టీఎంసీలే మా న్యాయమైన వాటా అంటున్నరు. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు.. 512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు. ముఖ్యమంత్రి అంతే, నీళ్ల మంత్రి కూడా అంతే. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ**

కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్‌గా ఉంటుంది. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**299ని మేం ఒప్పుకోలేదు..**

తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299ని మేం ఒప్పుకోలేదు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. మేం 299 శాశ్వత ఒప్పందం చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము? సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో అవగాహన లేకుండా, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తీర్పును ప్రభావితం చేయవా? 17.2.2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ లో ఏముంది. అదే తాత్కాలిక ఒప్పందం వీళ్లు కూడా చేసుకున్నరు. దీని గురించి ఏమంటరు ఉత్తం? అందులో ఏముంది ఫైనల్ అవార్డు వచ్చే దాక 50:50 చేసుకుందామని మీ సెక్రెటరీ రాసిండు. అదే డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ 28 లెటర్లు రాసి అడిగింది. 299 మేము ఒప్పుకోము అని ఎంత ప్రయత్నం చేసినం. పోరాడినం. ఇన్ని చెప్పాక కూడా 299 కు బిఆర్ఎస్ ఒప్పుకున్నది అని దుష్ప్రచారం చేసే వాళ్లను ఏమనాలో.. వాళ్లే చెప్పాలె అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి**

సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం.. సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్టు చెప్పుకుంటున్నడు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటున్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు.

**నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు**

ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. సమ్మక సాగర్ విషయంలో కాంగ్రెస్ చేసిందేం లేదు. అంతా దంబాచారం, డబ్బా ప్రచారం. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం ఇది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనం. ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే మౌనం. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం

**నిజామాబాద్ :** బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం రేషన్ కార్డులో పేరున్న ప్రతీ మహిళకు రేషన్ డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద అందించిన చీరలు నాణ్యతగా లేవని మహిళలు వీటిని ధరించడం లేదని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం గత బతుకమ్మ పండగకు చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది. దీంతో ప్రభుత్వంపై మహిళల కొంత వ్యతిరేకత వస్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని ఈ ఏడాది కొన సాగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరెలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ పంపిణీ ప్రక్రియను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చేనేత చీరలను ఇందిరా మహిళ శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్ లో భాగంగా వారికి దసరా పండును పురస్కరించుకొని రెండేసి చీరెలను పంపిణీ చేయాలని నిర్ణ యించింది. నాణ్యత




విషయంలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. చీరల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చీరెలను జిల్లాలోని మండలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో విడతల వారీగా చీరెలు రానున్నాయి. అయితే చీరెలను ఎక్కడ భద్రత పరిచేది స్టాక్ పాయింట్ల వివరాలను ప్రభుత్వం ముందే తెప్పించుకుంది. జిల్లాలోని 7 మండల సమాఖ్యలను చీరలను నిల్వ చేసేందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి మండలాల్లోని స్టాక్ పాయింట్లకు తరలిస్తారు. మండలాల్లో చీరలను నిల్వ చేసే స్టాక్ పాయింట్లను ఇప్పటికే గుర్తించారు. ఇక్కడి నుంచి గ్రామాల వారీగా ఎస్ హెచ్ జీ సభ్యులకు అందించనున్నారు. గతంలో రేషన్ కార్డు ఆధారంగా అందించగా ప్రస్తుతం స్వశక్తి సభ్యుల వారీగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**జిల్లాలో 2 లక్షలకుపైగా మహిళా సంఘాల సభ్యులు..**

ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎన్ని సంఘాలు ఉన్నా యి.? ఎంత మంది సభ్యులు ఉన్నారు.? అనే లెక్కలు తీశారు. అంతే గాకుండా మెప్మా సిబ్బందికి పంపిణీ బాధ్యతలను అప్పగించారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,79,417 మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 24,272 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 2,03,689 మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నారు. వీరందరికి చీరల పంపిణీ జరగనుంది. డ్రెస్ కోడ్ లో భాగంగా అన్నీ ఒకే రంగుతో ఒకే విధంగా ఉంటాయి. మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసీ చీరలు పంపిణీ చేస్తారు. కానీ ఈ సారి మాత్రం ప్రస్తుతం ఒక చీర నే పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలను ఇవ్వడం ఇదే మొదటి సారి. గత సంవత్సరం ఇవ్వలేదుఅంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేసేది. మెప్మా సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేస్తారు. మహిళకు రెండు రకాల చీరలను అందిస్తుండగా ఇందులో ఆరున్నర మీటర్ల చీరలు, 9 మీటర్ల చీరలు ఉంటాయి. చీరల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క చీర సుమారు రూ. 800 విలువ ఉంటుందని చెబుతున్నారు. ఎస్ హెచ్ జీ సభ్యులకు పంపిణీ చేసే చీరెలను రాష్ట్రంలోని వరంగల్ జిల్లాతో పాటు కరీనగర్, సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తయారు చేయించారు. టెస్కో పెట్టిన ఆర్డర్ ప్రకారం ఆ సంస్థ ఇచ్చిన డిజైన్, రంగుల మేరకే చీరలను నేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ ఎంపిక చేసిన డిజైన్లలో చీరలు తయారయ్యాయి. మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు చేయడంతో స్వయం సహాయక సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

కుదరకుంటే రీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలంటూ రిక్రూట్‌మెంట్ బోర్డుకు 8 నెలల గడువు విధించింది. ఈ తీర్పుతో ర్యాంకర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా.. మరోవైపు టీజీపీఎస్సీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ రిట్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పును అసంబద్ధంగా అడ్వొకేట్ జనరల్ వాదించారు. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా పరీక్ష నిర్వహించింది. గ్రూప్-1 నిర్వహణ రూల్స్‌లో.. రీవాల్యూయేషన్ అనేది లేదు. కేవలం రీకౌంటింగ్ మాత్రమే ఉంది. కాబట్టి ఈ తీర్పు సహేతుకం కాదు అని డివిజన్ బెంచ్(%ఒవశ్రీఖఅస్త్రుఖు ఎఅస్త్రప్ట జశీబతీ ఱఱజఅంఅశీఅ దీవఅఎష్ట్ర%) దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ నియమకాలు జరుపుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చింది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం?

-మొదటిపేజీ తరువాయి

ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం. దీంతో ప్రభు త్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ చేస్తుంది.

విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్‌టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలోఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జివో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. కాగా మరో వైపు ప్రభుత్వం నుంచి ప్రత్యేక జివో విడుదలైన తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్దంగా ఉంది.

## ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డిఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమవద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని కోరారు.

## అన్నింటిలో విఫలం

-మొదటిపేజీ తరువాయి

పథకం కింద ఆదుకుంటోందని తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని.. ఇందుకు ప్రత్యేక జివో ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వ్యాఖ్యానించారు. 'జీఎస్టీ మేం తెచ్చాం.. తగ్గించాం'రామచందర్ వెల్లడించారు. ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. దేశంలో పన్నులు తగ్గించిన ఘనత మోదీది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కనీసం ఆరోగ్య శ్రీ పథకం నిధులు ఇవ్వలేకపోతోందన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని... యూరియా కొరతకు కారణం కాంగ్రెస్ పాలన వైఫల్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసమే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలన చూశారని.... కాంగ్రెస్ పాలన చూశారని.. ఒక్కసారి బీజేపీని ఆశీర్వదించాలని కోరారు.

**రాష్ట్ర పదాధికారులకు రామచందర్ రావు సూచనలు**

'హైదరాబాద్ వదిలేద్దాం.. గ్రామాలకు వెళదాం. కేంద్ర పథకాలను ప్రజలకు వివరిద్దాం. తెలంగాణకు ఇప్పటి వరకు 12 లక్షల కోట్ల రూపాయల నిధులను ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను, తప్పిదాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం. జూబ్లీహిల్స్ ఎన్నికలలో విజయం కోసం కష్టపడి పనిచేద్దాం. జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు వస్తాయి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## పత్తి కొనుగోలుకు సీసీఐ యాప్


**అదిలాబాద్ :** రైతులు పత్తి అమ్ముకోవాలంటే మధ్యవర్తుల దోపిడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు సీసీఐ కొత్త యాప్ విధానం తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ సీజన్ రైతులు పంట అమ్ముకునేదుకు తమ వివరాలు, పంట సాగుకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేయాలి. ఇలా చేయడం ద్వారా సెంటర్ల వద్ద రైతుల రద్దీని కంట్రోల్ చేయడమే కాకుండా.. అక్రమాలను అడ్డుకోవచ్చని సీసీఐ అనుకుంటోంది. కపాస్ కిసాన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత రైతు పేరు, జండర్, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, అడ్రస్, ఆధార్, మె?బైల్ నంబర్, అడ్రస్‌తో రిజిస్టర్ అవ్వాలి. అనంతరం ఏ మార్కెట్‌లో పత్తి అమ్మాలనుకుంటున్నారో ఆ వివరాలు ఎంటర్ చేయాలి. అంతేకాదు భూమి సొంతమా, కౌలుదారా చెప్పాలి. పట్టాదారు పాస్ బుక్ నెంబర్, సర్వే నెంబర్, కొలత రకం, రైతుకు ఉన్న మె?త్తం భూమి, పత్తి సాగు విస్తీర్ణం, పంట రకం లాంటి వివరాలు ఇవ్వాలి. రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, రైతు ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటన్నింటితో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేయాలి. మార్కెట్, తేదీ, టైమ్‌లోనే రైతుకు సంబంధించిన పత్తి కొనుగోళ్లను అనుమతి ఇస్తారు. సెంటర్ల వద్ద రైతులు వెయిట్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. స్మార్ట్‌ఫోన్, వ్యవసాయ అధికారుల వద్ద స్లాట్ బుక్ చేసుకోవచ్చు. పారదర్శకంగా పత్తి సేకరణ, మధ్యవర్తులను అరికట్టడానికి, రైతుల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి సీసీఐ కపాస్ కిసాన్ యాప్‌ను తీసుకొచ్చింది. గతంలో వ్యాపారులు రైతుల నుండి తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేసి, తరువాత దానిని సీసీఐకి కనీస మద్దతు ధరకు విక్రయించారు. ఇప్పుడు కార్పొరేషన్ ఈ పద్ధతిని అరికట్టాలని యోచిస్తోందిమెదక్ జిల్లాలోని ఎంపిక చేసిన కొనుగోలు కేంద్రాలలో యాప్ ఆధారిత సేకరణను పైలట్ ప్రాతిపదికన ప్రవేశపెడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ సంవత్సరం 4.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 3.50 లక్షల ఎకరాలు సాగు చేశారు. సిద్దిపేటలో రైతులు 1.08 లక్షల ఎకరాల్లో, మెదక్‌లో కేవలం 35,000 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల హీటు

## రాజకీయాల్లో ఉత్కంఠ - పార్టీల వ్యూహాలు - సర్వేల సిగ్నల్

సామాన్యుడి అస్త్రం, జూబ్లీహిల్స్

"హైదరాబాద్ గుండె"గా చెప్పబడే జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరోసారి రాజకీయ సుడిగుండంగా మారింది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణం తరువాత ఖాళీ అయిన ఈ స్థానం కోసం త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ తమ సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు పావులు కదుపుతుంటే, మరోవైపు కాంగ్రెస్ టికెట్ పోరుతో హీటెక్కింది. బీజేపీ తన సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తుండగా, మజ్లిస్ మాత్రం "పోటీనా %-% మద్దతా?" అనే సందిగ్ధంలో నిలిచింది.



**బీఆర్ఎస్ ముందే బరిలో**

మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను రంగంలోకి దించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. ఇప్పటికే వారి కుటుంబం ఇంటింటి ప్రచారం మొదలు పెట్టగా, కేటీఆర్ స్వయంగా సన్నాహక సమావేశం నిర్వహించి వ్యూహాలకు దిశానిర్దేశం చేశారు. సర్వేలు కూడా ఎక్కువగా బీఆర్ఎస్ వైపు వంగడంతో గులాబీ శిబిరం ధీమాగా ఉంది.

**కాంగ్రెస్‌లో టికెట్ గందరగోళం**

అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్‌లో అయితే నిజంగానే రచ్చ రచ్చ. బొంతు రాంమోహన్, గద్వాల విజయలక్ష్మి, నవీన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి పేర్లు చర్చల్లో ఉన్నాయి. "రావాలి అంజన్న.. కావాలి అంజన్న" అంటూ మందడి అంజన్ కుమార్ యాదవ్ పోస్టర్లు రావడం పోటీనీ మరింత రసవత్తరంగా మార్చింది.

**బీజేపీ-మజ్లిస్ దారిలో మెలకువ**

బీజేపీ లోకల్ స్థాయిలో చురుకుగా కదలకపోవడంతో అక్కడి వరకు పరిమితమైంది. లంకల దీపన రెడ్డి, బండారు విజయలక్ష్మి పేర్లు వినిపిస్తున్నా, ఆచరణలో బలమైన ప్రదర్శన కనిపించడం లేదు. మరోవైపు మజ్లిస్ మాత్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.

**సర్వేల సంకేతం**

ఇప్పటి వరకు వచ్చిన సర్వే ఫలితాలన్నీ బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని చూపుతున్నాయి. ఒక సర్వేలో 63 శాతం ఓట్లు గులాబీ పార్టీ ఖాతాలోకి వెళ్ళే అవకాశం ఉందని తేలింది. కాంగ్రెస్ రెండో స్థానంలో, బీజేపీ మూడో స్థానంలోనే పరిమితమవుతుందని అంచనాలు.

## స్పోర్ట్స్

# ఆస్ట్రేలియాపై వైభవ్ విధ్వంసం..

# అత్యధిక సిక్సర్లతో 'ఆల్‌టైమ్ రికార్డు'

ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయంగానూ అదరగొడుతున్నాడు. అండర్ -19 విభాగంలో రెచ్చిపోయి ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ మరో రికార్డు బద్ధలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న యూత్ వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ బాదిన వైభవ్.. అత్యధిక సిక్సర్లతో మరో ఫీట్ సాధించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. ఆస్ట్రేలియా పర్యటనలో తనదైన స్టయిల్లో విధ్వంస రచన చేస్తున్నాడు 14 ఏళ్ల వైభవ్. ఐపీఎల్ 18వ సీజన్ ఫామ్ కొనసాగిస్తూ .. ఇప్పటికే ఈ సిరీస్‌లో రెండు మ్యాచుల్లో 40 ప్లస్ స్కోర్‌తో మెరిశాడు. ఈసారి అతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ అర్ధ శతకంతో చెలరేగాడు.

తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాదు యూత్ వన్డేల్లో 41 సిక్సర్లతో ఉన్ముక్త్ చంద్ నెలకొల్పిన ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. ఉన్ముక్త్ 21 ఇన్నింగ్స్‌ల్లో 38 సిక్సర్లు బాదితే.. ఈ లెఫ్ట్ హ్యాండర్ మాత్రం కేవలం 10 ఇన్నింగ్స్‌ల్లోనే 41 సిక్సర్లు కొట్టాడు. ఆకాశమే హద్దుగా విరుచుకుపడిన ఈ యంగ్ గన్ 70 రన్స్ కొట్టడంతో ప్రత్యర్థికి భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.





**35 బంతుల్లోనే వంద**

పన్నెండేళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది. తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ హిస్టరీలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వందతో జైపూర్ ప్రేక్షకులకు సెల్యూట్ చేశాడు. అతడి విధ్వంసక ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండడం విశేషం.

### అమెరికా క్రికెట్ సభ్యత్వంపై సస్పెన్షన్ విధించిన ఐసీసీ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే తన నిర్ణయాన్ని అమలులోకి తెచ్చింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్ఏ క్రికెట్ వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉన్నది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూఎస్ఏ క్రికెట్‌పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. బోర్డు సభ్యుల మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొన్నది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జాతీయ జట్టు పాల్గొనే హక్కు ఉన్నట్టు ఐసీసీ బోర్డు చెప్పింది.




### నిప్పులు చెరిగిన భారత బౌలర్లు.. బ్యాటింగ్‌లో తడబడినా..!



ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత-ఏ బౌలర్లు చెలరేగిపోయారు. అంతకుముందు బ్యాటింగ్‌లో తడబడినా, బౌలింగ్‌లో మాత్రం చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే ఆలౌటై, ప్రత్యర్థికి 226 పరుగుల భారీ ఆధిక్యాన్ని కట్టబెట్టినా.. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు చుక్కలు చూపించారు. రెండో రోజు చివర్లో బౌలింగ్‌కు దిగి కేవలం 7.5 ఓవర్లలో ముగ్గురు ఆసీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపారు. 3 పరుగుల వద్దనే ఓపెనర్ల పని పట్టి, మరో 13 పరుగుల తర్వాత నాలుగో నంబర్ ఆటగాడిని ఔట్ చేశారు. ఫామ్‌లో ఉన్న సామ్ కొన్‌స్టాస్‌ను (3) గుర్నూర్ బ్రార్.. మరో ఓపెనర్ క్యాంప్‌బెల్ కెల్లావేను (0) సిరాజ్ ఒలివర్ పీక్‌ను (1) మానవ్ సుతార్ ఔట్ చేశారు. ఫలితంగా ఆసీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 16 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆ జట్టు లీడ్ 242 పరుగులుగా ఉంది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీని (11) క్రీజ్‌లో ఉన్నాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఆసీస్ సాధించిన 420 పరుగుల భారీ స్కోర్‌కు బదులిచ్చే క్రమంలో 194 పరుగులకే ఆలౌటైంది. సాయి సుదర్శన్ (%ఖుఅ ాబసష్త్రుతీఖఅ%) (75) ఒక్కడే ఒంటరిపోరాటం చేశాడు. ఎన్ జగదీసన్ (38), ఆయుశ్ బదోని (21), ప్రసిద్ద్ కృష్ణ (16 రిటైర్డ్ హర్ట్), కేఎల్ రాహుల్(%ఖూ ఞష్ట్రబశ్రీ%) (11) రెండంకెల స్కోర్లు చేశారు. ?ఆసీస్ బౌలర్లలో థార్న్‌టన్ 4 వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టాడు. మర్ఫీ 2, సదర్‌ల్యాండ్, రొచ్చిక్కియోలీ, కన్నోల్లీ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. మెక్‌స్వీనీ (74), జాక్ ఎడ్వర్డ్స్ (88), మర్ఫీ (76) అర్ధ సెంచరీలతో రాణించడంతో భారీ స్కోర్ చేసింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. గుర్నూర్ బ్రార్ 3, సిరాజ్, ప్రసిద్ద్ తలో వికెట్ తీశారు. కాగా, రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్ట్ సిరీస్, 3 మ్యాచ్‌ల అనధికారిక? వన్డే సిరీస్‌ల కోసం ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ఇదివరకే తొలి టెస్ట్ మ్యాచ్ పూర్తి కాగా.. ఆ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.